ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425

www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 226 సోమవారం 08 ఏప్రిల్ 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

### జగన్ సీఎం కాదు సారా వ్యాపారి

# ఇసుక దోపిడీ దారుడు..!

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు



**ఆంధ్ర ప్రగతి/అమరావతి ఏప్రిల్ 07:** తన ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి రాలేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తాను మంత్రి పదవి కోరుకుంటే ఎప్పుడో వచ్చేదని..కానీ తనకి పదవులు అవసరం లేదన్నారు. అనకాపల్లి కోడి గుడ్డు ఇప్పటి వరకు ఒక్క కిలోమీటరు కూడా రోడ్డు వేయించలేకపోయిందని జనసేనాని విమర్శించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన అధినేత అనకాపల్లిలో నిర్వహించిన వారాహి విజయభేరి యాత్రలో రాష్ట్ర ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పై జనసేనాని సెటైర్లు వేశారు. అనకా పల్లి అంటే అందరికీ బెల్లం గుర్తుకు వస్తుంది కానీ.. ఇప్పుడు అనకాపల్లి అంటే కోడి గుడ్డు పేరు వింటున్నామని ఎద్దేవా చేశారు. కోడి గుడ్డు పెట్టింది.. ఇంకా పొదుగుతూనే ఉందన్నారు. వైసీపీ కోడి.. ఒక డిప్యూటీ సీఎంను, ఐదు పోర్టుఫోలియోలకు మంత్రిని, ఒక విప్ ను ఇచ్చిందికానీ.. ఒక్క కిలోమీటరుకు కూడా రోడ్డు వేయలేకపోయిందని ఆరోపించారు.జగన్ ఓ సీఎం కాదని.. సారా వ్యాపారి, ఇసుక దోపిడీదారు అని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. తన ఒక్కడి ప్రయోజనాలు కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, మంత్రి పదవులు కూడా తనకి అవసరం లేదని వెల్లడించారు. మంత్రి పదవులు కోరుకుంటే తనకి ఎప్పుడో వచ్చేవని.. రాష్ట్ర భవిష్యత్ మాత్రమే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు.జనసేన పార్టీ ఒక్క ఎంపీ, ఎమ్మెల్యే లేకపోయినా సరే దశాబ్దకాలం పాటు పార్టీని నడిపించుకుంటా వచ్చా నని.. అది మాటలు కాదని తెలియజేశారు. ప్రజల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతోనే తాను పనిచేస్తున్నానని పేర్కొన్నారు. తాను ఎక్క డికి వెళ్లినా సరే తనకి విశేష ప్రజాభిమానం ఉందన్నారు. ఇంతటి ప్రజాభిమాన్ని తన పార్టీ కోసం కాదని.. ప్రజల కోసం ముందుకు వచ్చానన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాడాలంటే ఒక్క తప్పుకూడా జరగకూడదని.. అన్ని శక్తులు కలిసి పనిచేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

### ప్రజలు ఓట్లేసి గెలిపించింది

# హత్యలు చేయించడానికా..?



- వైయస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు.!

**ఆంధ్ర ప్రగతి/అమరావతి ఏప్రిల్ 07:** రాష్ట్రంలో ఎక్కడ చూసినా అక్రమాలు, దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సీఎం జగన్ ప్రభుత్వంపై మండిపడ్డారు.వైఎస్సార్ జిల్లా పెండిమర్రి మండలం నందిమండలం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి వివేకా ను హత్య చేసిన ఘటనపై అన్ని ఆధారాలు ఉన్నా చర్యలు లేవని, నిందితులు యథేచ్ఛగా తిరుగుతున్నారని పేర్కొన్నారు.వివేకా చంపిన నిందితుడికే కడపలో జగన్ మళ్లీ టికెట్ ఇచ్చారని ఆరోపించారు. ఒకవైపు వైఎస్ బిడ్డ, మరోవైపు వివేకాను హత్య చేసినా నిందితుడు పోటీ చేస్తున్నారని విమర్శించారు. యాదవపురంలో శ్రీనివాస్ యాదవ్ అనే వ్యక్తిని అవినాష్ అనుచరులు రాళ్లతో కొట్టి చంపివేశారని ఆరోపించారు.పోలీసులు, నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, నిందితులు స్థానిక ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అనుచరులని విమర్శించారు. ప్రజలు ఓట్లేసి గెలిపించింది హత్యలు చేయించడానికా అంటూ ప్రశ్నించారు. కడప స్టీల్ పరిశ్రమ పూర్తయి ఉంటే వేలమందికి ఉద్యోగాలొచ్చేవని పేర్కొన్నారు. శంకుస్థాపనే తప్ప ప్రాజెక్టులు ముందుకు పోవడం లేదని అన్నారు.

### చంద్రబాబు ఓ శాడిస్ట్..

# హంతకుడు..!

- ఏపీ సీఎం జగన్



**ఆంధ్ర ప్రగతి/అమరావతి ఏప్రిల్ 07:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై ఏపీ సీఎం జగన్ మరోసారి విరుచుకుపడ్డారు. అసూయ, కుళ్లు, కడుపు మంటతో టీడీపీ అధినేత చంద్రబాబు బాధపడుతున్నారని విమర్శించారు.ఎన్ని జెలసిల్ ట్యాబ్లెట్లు వేసుకున్నా తగ్గని కడుపుమంట చంద్రబాబుది అని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల నేపథ్యంలో వైసీపీ చేపట్టిన మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా కొనకనమిట్లలో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో జగన్ ప్రసంగించారు. చంద్రబాబు వల్లే పేదల ఇంటికి ఇప్పుడు పెన్షన్లు ఆగిపోయాయని అన్నారు. మండే ఎండలో పేదలను నడిరోడ్డుపై నిలబెట్టాడని.. అవ్వాతాతలను చంపుతున్న హంతకుడు చంద్రబాబు అని మండిపడ్డారు. తన రాజకీయం కోసం పేదల్ని చంపే చంద్రబాబు శాడిస్టు కాకపోతే ఇంకా ఏంటని ప్రశ్నించారు.మంచిని కొనసాగించేందుకు చేస్తున్న నినాదమే మేమంతా సిద్ధం! అని ఏపీ సీఎం జగన్ అన్నారు. ప్రజా క్షేమం కోసం తాము వస్తుంటే.. సంక్షేమాన్ని, పేదల భవిష్యత్‌ను అడ్డుకునేందుకు మూడు పార్టీలు కూటమిగా వస్తున్నాయని విమర్శించారు. ఈ కూటమిని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా కావాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేవని.. మన అడుగులు ముందుకా.. వెనక్కా అని తెల్చే ఎన్నికలు అని

వివరాలు 2లో

### అభివృద్ధికి ఓటేస్తారా..? విధ్వంసానికి వేస్తారా..?

# ప్రజలే ఆలోచించుకోవాలి..!




**ఆంధ్ర ప్రగతి/అమరావతి ఏప్రిల్ 07:** ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ పై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిల విమర్శలు గుప్పించారు.అభివృద్ధికి ఓటు వేస్తారా? విధ్వంసానికి వేస్తారా?అని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలను ప్రశ్నించారు. పామర్రులో టీడీపీ ప్రజాగళం సభలో చంద్రబాబు మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో వైసీపీ అరాచకాలు తప్ప ఏమీ చేయలేదు అని విమర్శించారు.సంక్షేమానికి ఓటు వేస్తారా? సంక్షోభం సృష్టించిన వైసీపీకి వేస్తారా? వైసీపీలో అరాచకాలు చూసి ఆ పార్టీ నేతలు టీడీపీలోకి వస్తున్నారు అని అన్నారు. జగన్ 27 సంక్షేమ పథకాలను రద్దు చేశారు' అని చంద్రబాబు ఆరోపించారు. అమరావతి రాజధానిగా అభివృద్ధి చెంది ఉంటే ఈ ప్రాంతం రూపు రేఖలు మారేవని ,మన జీవితాలు, మన బిడ్డల భవిష్యత్తు గొప్పగా ఉండేదని చంద్రబాబు అన్నారు.మూడు రాజధానులు అని మాట్లాడటానికి జగన్‌కు సిగ్గు, ఎగ్గు ఉందా అని ఆయన నిలదీశారు. రోడ్ల పై గుంతలు పూడ్చలేదు.. కానీ మూడు రాజధానులు అంటారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు .ప్రస్తుత అధికార ప్రభుత్వమైన వైసీపీ రోడ్లపై అయిన గుంతలే పూడ్చలేదు కానీ.. 3 రాజధానులు నిర్మిస్తుందా అని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీ వేస్తామని, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి అందజేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కృష్ణా జిల్లా పాముర్రులో నిర్వహించిన టీడీపీ ప్రజాగళం బహిరంగ సభలో మాజీ సీఎం చంద్రబాబు జగన్ పై మండిపడ్డారు. అమరావతి రాజధాని అయి ఉంటే కృష్ణా జిల్లాలోని భూములకు విలువ పెరిగేదని చంద్రబాబు అన్నారు. రోడ్ల మీద గుంతలనే పూడ్చలేని జగన్.. 3 రాజధానులు కడతారంట అని విమర్శించారు. జగన్ హయాంలో ఎవరికైనా జాబ్ వచ్చిందా అని చంద్రబాబు ప్రజలను ప్రశ్నించారు. ఎన్నికల హామీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ లేదని,

వివరాలు 2లో

## వైయస్ జగన్ అధికారంలోకి రావడం చాలా కష్టం..

ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు..!



# చంద్రబాబు ఓ శాడిస్ట్.. హంతకుడు..!

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు.ఇవి జగన్, చంద్రబాబు మధ్య ఎన్నికలు కాదని.. పేదలు, చంద్రబాబు మోసాల మధ్య ఎన్నికలు అని వివరించారు. ఈ ఎన్నికల్లో తనది పేదల పక్షమని అన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే పథకాలేమీ ఉండవని వ్యాఖ్యానించారు. జగన్‌కు ఓటేస్తే సంక్షేమం కొనసాగింపు, చంద్రబాబుకు ఓటేస్తే ముగింపు అని తెలిపారు. చంద్రబాబుది ఎప్పుడూ అడ్డదారే అని విమర్శించారు. ఆయన ఆలోచనలెప్పుడూ పాతాళంలోనే ఉంటాయన్నారు. చంద్రబాబు మార్క్ రాజకీయం అంటే వెన్నుపోటు, దగ, కుట్ర అని ఎద్దేవా చేశారు. విలువలు, విశ్వసనీయతకు ఆయనకు అర్థం తెలియదని విమర్శించారు. తన మనిషి నిమ్మగడ్డ రమేశ్‌తో పెన్షన్ల పంపిణీపై ఈసీకి చంద్రబాబు ఫిర్యాదు చేయించి.. 56 నెలలుగా అందుతున్న కార్యక్రమాన్ని అర్థాంతరంగా నిలిపివేయించాడని మండిపడ్డారు. చంద్రబాబు వల్లే పేదల ఇంటికి ఇప్పుడు పెన్షన్లు ఆగిపోయాయని జగన్ అన్నారు. వాలంటీర్ వ్యవస్థ చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది.. అందుకే వాలంటీర్లు లేకుండా చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మండే ఎండలో పేదలను నడిరోడ్డుపై నిలబెట్టాడని.. అవ్వాతాతలను చంపుతున్న హంతకుడు చంద్రబాబు అని మండిపడ్డారు. తన రాజకీయం కోసం పేదల్ని చంపే చంద్రబాబు శాడిస్టు కాకపోతే ఇంకా ఏంటని ప్రశ్నించారు. శాడిస్టు అంటే ఎవరని ఈ దొంగల ముఠాను అడుగుతున్నా అని అన్నారు. పేదలకు మంచి జరుగుతుంటే చూడలేనివాడే శాడిస్టు.. పేదవాడు పెద్దవాడు అవుతుంటే ఓర్వలేని వాడే శాడిస్టు.. పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తుంటే కోర్టుకు వెళ్లేవాడు శాడిస్టు.. వ్యవసాయం దండగ అనేవాడే శాడిస్టు.. ఫ్రీ కరెంటు ఇస్తే కరెంటు తీగలపై బట్టలారేసుకోవాలన్నవాడే శాడిస్టు.. దళితులను అవమానించినవాడే శాడిస్టు అని అన్నారు. సంక్షేమం చేస్తుంటే రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని గగ్గోలు పెట్టినవాడు.. ఆంబోతులంటూ వాలంటీర్లను కించపరిచినవాడే శాడిస్టు అని అన్నారు. చేసిన మంచిని చెప్పిన గీతాంజలిని చంపేశారని మండిపడ్డారు. అసూయ, కుళ్లు, కడుపు మంటతో చంద్రబాబు బాధపడుతున్నాడని జగన్ విమర్శించారు. ఎన్ని జెలసిల్ ట్యాబ్లెట్లు వేసుకున్న తగ్గని కడుపు మంట చంద్రబాబుది అని ఎద్దేవా చేశారు. బాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా అని ప్రశ్నించారు. ప్రతి సంక్షేమంలో మీ బిడ్డ జగన్ కనిపిస్తారని అన్నారు.

# వైయస్ జగన్ అధికారంలోకి రావడం చాలా కష్టం..

**- ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు..!**

**ఆంధ్ర ప్రగతి/అమరావతి ఏప్రిల్ 07:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరోసారి అధికారంలోకి రావడం కష్టమేనని ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ అన్నారు. 2019 ఏపీ ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ పనిచేసిన సంగతి తెలిసిందే.అయితే ప్రస్తుతం ఆయన వైసీపీకి దూరంగా ఉన్నారు. అయితే ఇటీవల కొన్ని ఇంటర్వ్యూలలో ప్రశాంత్ కిషోర్ వద్ద ఏపీ ఎన్నికల గురించి ప్రస్తావించగా.. అక్కడ వైసీపీ అధికారాన్ని కాపాడుకోవడం కష్టంతో కూడుకున్న పని అని అన్నారు. అయితే తాజాగా మరోమారు అదే విషయాన్ని ప్రశాంత్ కిషోర్ చెప్పారు.పీటీఐ



ఎడిటర్స్‌తో ఇంటరాక్షన్‌లో దేశంలో లోక్‌సభ ఎన్నికల గురించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల గురించి ప్రస్తావిస్తూ.. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి రావడం చాలా కష్టమని ప్రశాంత్ కిషోర్ అన్నారు. సీఎం జగన్‌ను ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్‌తో పోల్చారు. సీఎం జగన్.. భూపేష్ బఘేల్ మాదిరిగానే ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బదులు నియోజకవర్గాలకు "ప్రొవైడర్" మోడ్‌లో ఉండిపోయారని అన్నారు.అలాగే ఏపీలో ప్రస్తుత పరిస్థి తిని ఒకప్పటి చక్రవర్తుల పాలనతో పోల్చారు. చక్రవర్తుల మాది రిగా ప్రజలకు డబ్బులు అందజేశారని.. కానీ అంతకు మించి ఏమీ చేయలేదని అన్నారు. సీఎం జగన్ ప్రజలకు నగదు బదిలీ చే శారని.. అయితే రాష్ట్రంలో ఉద్యోగాలు కల్పించడంలో లేదా రాష్ట్ర అభివృద్ధిని పెంచడంలో పెద్దగా ఏమీ చేయలేదని ఆయన అన్నారు.

# పదవీకాలం ఉన్నా.. వైసీపీకి గుడ్ బై చెబుతున్న ఎమ్మెల్సీలు..!

**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 07:** ఏపీ రాజకీయాల్లో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. వైసీపీలో ఎమ్మెల్సీలు ఒకరి వెనుక మరొకరు నెమ్మదిగా జారుకుంటున్నారు. వీళ్లు ఎందుకీ విధంగా వెళ్లిపోతున్నారో అంతుచిక్కడం లేదు.రాజకీయ విశ్లేషకుల అంచనాలకు అందడం లేదు. ముందుగా వంశీ కృష్ణ యాదవ్, సి రామచంద్రయ్య, జంగా కృష్ణమూర్తి, ఇక్బాల్ ఇప్పటికే రాజీనామా బాట పట్టారు. అలాగే వైసీపీ నుంచి బయటకు వెళ్తారని మరో ఎమ్మెల్సీ పేరు కూడా వినిపిస్తుంది. బయటకు వెళ్లిన వారిలో ఒక్క వంశీకృష్ణ యాదవ్ మినహా మరెవ్వరికి టిక్కెట్లు కానీ .. పదవులు కానీ వేరే పార్టీల్లో దక్కలేదు. అస్సలు ఏ మాత్రం పార్టీ అధినాయకత్వంతో గొడవలు లేని ఎమ్మెల్సీలు.. అందునా.. నాన్ కాంట్రావర్సీ నేతలు.. ఇలా బయటకు వచ్చేయడమేంటోననిల



వైసీపీలో గుసగుసలు వినిపిస్తునాయి. పైగా వీరేమన్నా.. తమకిచ్చిన ఎమ్మెల్సీ పదవుల గడువు ముగిసే సమయంలో వైసీపీకి రాజీనామా చేశారా అంటే అదీ లేదు. 2024 ఎన్నికల తర్వాత కూడా రెండేళ్లు.. మూడేళ్లు వరకు చట్టసభల్లో ఉండే అవకాశం ఉన్నవారే వీళ్లంతా.పదవి కాలం ఉన్నా బయటకు వచ్చేస్తున్నారు. బయటకు వచ్చిన ఎమ్మెల్సీల్లో ఇద్దరు బీసీలు, ఓ బలిజ, ఓ మైనార్టీ ఉన్నారు. ప్రతి రోజూ మేమంతా సిద్దం సభల్లో సీఎం జగన్ నా నా నా అంటూ ఏ వర్గాల గురించి చెబుతారో.. ఆ వర్గాల వారే ఇలా బయటకు వచ్చేయడం మరింత ఆశ్చర్యం కలిగిస్తోంది. పదవి పోయాకో.. పదవుల కోసమో వెళ్లే రాజకీయ నేతలున్న ఈ రోజుల్లో పదవులను సైతం వదులుకుని వైసీపీ నుంచి బయటకు వెళ్తున్నారంటే.. అందరికీ తెలిసిందే.. వాళ్లకూ అర్థమైపోయి.. ముందు జాగ్రత్త పడుతున్నారని అనుకోవచ్చంటున్నారు.

# సంక్షేమ పాలన రావాలంటే కూటమిని గెలిపించాలన్సిన అవసరం ఉంది


**- వైసిపి ప్రకటనలు తప్ ప్రజలకు చేసింది శూన్యం -**
**కేంద్ర పథకాలనే వైసీపీ చెప్పుకుంటోంది - నంద్యాల పార్లమెంట్ బీజేపీ కో ఆర్డినేటర్ అభిరుచి మధు**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల,ఏప్రిల్ 07:** పేదల ప్రభుత్వం, సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం అసలు ఏమి చేసిందని నంద్యాల పార్లమెంట్ బీజేపీ కో ఆర్డినేటర్ అభిరుచి మధు ప్రశ్నించారు. ఆదివారం విజయ కిరణం ప్రతినిధి తో మాట్లాడుతూ ప్రజల సంక్షేమం అబద్ధాలు ప్రచారం చేసుకోవటం కోసం పేపర్ల ప్రకటనల కోసం ఖర్చు చేయటం తప్ప ఇంకేమి చేశారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాలనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ వాటినే చెప్పుకుం టుందని విమర్శించారు. డ్వాక్రా మహిళలకు, అంగన్ వాడీలకు న్యాయం చేయలేదన్నారు. డ్రగ్స్, గంజాయి రాష్ట్రంగా ప్రభుత్వం మార్చేసిందని, ప్రశ్నిస్తున్న వారిపై దాడులకి దిగుతున్నారన్నారన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ఉంటుంది. జగన్ సొంత జిల్లా కడపకు వెళ్లినప్పుడు 13 కంపెనీల బలగాలను రప్పించు కున్నారు. మీకు ప్రజల అండ ఉంటే ఎందుకు అంత భయపడుతున్నారు. ప్రధాని మోదీ చిలకలూరిపేట సభ సందర్భంలో ఐదు కంపెనీల బలగాలను మాత్రమే పంపించారని హితవు పలికారు. కేంద్రం పంపిన నిధు లను కూడా పక్క దోవ పట్టిస్తున్నారు.. సహజ వన రులను దోచుకుంటున్నారు. ప్రశ్నిస్తే దాడులకు తెగబ డుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై వ్యక్తిగత దూషణలకు దిగ టం సిగ్గుచేటన్నారు. సంక్షేమ పాలన రావాలంటే కూట మిని గెలిపించాలన్సిన అవసరం ఉందని వివరించారు.

## నేను ఆయనలా పొలిటికల్ డాన్సర్‌ను కాదు : ఏపీ మంత్రి అంబటి

**ఆంధ్ర ప్రగతి/అమరావతి ఏప్రిల్ 07:** టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు ఏపీ మంత్రి అంబటి రాంబాబు ఘాటుగా సమాధానమిచ్చారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో ఆదివారం మీడియాతో మాట్లాడారు. సంక్రాంతి పండుగ రోజున నియోజకవర్గ ప్రజలు, కుటుంబ సభ్యులతో డాన్స్ చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. చంద్రబాబు రోజుకో పార్టీతో డాన్స్ చేసే వ్యక్తని , ఆయనలా నేను పొలిటికల్ డాన్సర్‌ను కాదని ఘాటుగా సమాదానమిచ్చారు.రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టులపై బాబు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పోలవరాన్ని ఏటీఎంలా వాడుకున్న చంద్రబాబు తప్పిదం వల్లే ప్రాజెక్టు పూర్తికావడానికి ఆలస్యం అవుతుందని ఆరోపించారు.కుప్పంలో చంద్రబాబు, పిఠాపురంలో



పవన్‌కల్యాణ్ ఓడిపోవడం ఖాయమని అన్నారు. ఏపీ సీఎం జగన్ను విమర్శించే నైతిక అర్హత చంద్రబాబుకు లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో మరోసారి వైసీపీ గెలుస్తుందని సర్వేలన్నీ చెబుతున్నాయని, అదే ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు ఉన్నారని ఎద్దేవా చేశారు.

## అభివృద్ధికి ఓటేస్తారా..? విధ్వంసానికి వేస్తారా..? ప్రజలే ఆలోచించుకోవాలి..!

(మొదటి పేజీ తరువాయి)

డీఎస్సీ లేదని విమర్శించారు. తమ కూటమి అధికారంలోకి వస్తే ఏటా 4 లక్షల ఉద్యోగాల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జగన్ అధికారంలోకి వచ్చాక.. జాబ్ కావాలంటే బాబు రావాలని ప్రజలు ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పోలవరం పూర్తి చేయడమే తన చిరకాల కోరిక అని చంద్రబాబు వెల్లడించారు. ఎంతో మంది మహానీయులు పుట్టిన గడ్డ కృష్ణా జిల్లా అని.. అలాంటి జిల్లాలో తులసి వనంలో గంజాయి మొక్కల్లా కొందరు తయారయ్యారని వైసీపీ నాయకుల్ని ఉద్దేశించి చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. బూతులు మాట్లాడే వారికి జగన్ మంత్రి పదవులు ఇస్తున్నారని విమర్శించారు. జగన్ కు డబ్బు తప్ప మరేం వద్దని అన్నారు. తనకు మాత్రం మంచి నేతలు కావాలని.. అభివృద్ధికి ఓటేస్తారా.. లేక విధ్వంసానికి వేస్తారో ప్రజలే ఆలోచించుకోవాలని చంద్రబాబు అన్నారు.


## పేదల సంక్షేమానికి సీఎం పెద్దపీట




**ఆంధ్ర ప్రగతి/బేతంచర్ల, ఏప్రిల్ 7:** పేదల సంక్షేమానికి వైయస్ఆర్సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందనీ బేతంచర్ల మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, గూని నాగరాజు ఆదివారం అన్నారు. బేతంచర్ల పట్టణ పరిధిలోని బుగ్గాని పల్లి గ్రామంలో వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మధు ల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను మరియు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన.రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన అభివృద్ధిని వారు వివరించారు. రాబోయే సర్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించాలని వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో అంబాపురం మద్దయ్య, ముద్దవరం రామచంద్రుడు, పిట్టల మధు కుమార్, బట్టు రవి, బట్టు కోదండ రాముడు, కల్లూరి శ్రీనివాసులు, ధనియాల రంగస్వామి, బోయ ఎమ్మెస్ నాయుడు, సురేంద్ర,బట్టు రామచంద్రుడు, గుమ్మ బాలస్వామి, గుమ్మ వెంకటేశ్వర్లు, పిల్లి విజయుడు, కొమురెల్లి సుబ్బన్న, మునగాల రాజు, తలారి సుబ్బరాయుడు, ఘోర భాష, మాల సన్మాన్, మాల దాసు, బోయ సంజీవుడు, మాల మార్క్, కల్లూరి వెంకటేశ్వర్లు, గొల్ల కాంతి కుమార్, వైఎస్ఆర్సిపి నాయకులు జస్వంత్ రెడ్డి, బోయపేట హరి, విశ్వనాథరెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, డీలర్ మనోహర్ నాయుడు,మనీ వర్ధన్ రెడ్డి, పవన్ కుమార్, గోపాల్ రెడ్డి, కిరణ్,నవీన్ సాయి, నడ్డి శ్రీనివాసులు, బొద్దుల రమేష్, ఉయ్యాలవాడ భాస్కర్, గజ్జి మురళి, గజ్జి మద్దయ్య, శ్రీరామ సప్లయర్స్ మనోహర్, సాయి కిరణ్, సాగ్రమాట్, వెంకటేష్ నాయుడు, మౌలాలి, పవన్, వాసు, రాజేష్, నవీన్, కాజా, ప్రణయ్, అనిల్, ప్రసాద్, దివాకర్, జయ కృష్ణ,మధు ప్రేమ్, రామ్, సురేంద్ర, శివ, హుస్సేన్, రామకృష్ణ, శివాజీ, తిరుమలేష్, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ వారసులం మేమే.. జగన్ ఆయన ఆస్తులకు మాత్రమే వారసుడు.. కాంగ్రెస్ నేత సంచలన వ్యాఖ్యలు

**ఆంధ్ర ప్రగతి/అమరావతి ఏప్రిల్ 07:** ఏపీ సీఎం వైఎస్ జగన్‌పై ఏపీ పీసీసీ మాజీ చీఫ్ గిడుగు రుద్రరాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆస్తులకు మాత్రమే జగన్ వారసుడు అని.. ఆయన ఆశయాలకు షర్మిలతో పాటు కాంగ్రెస్ శ్రేణులమంతా వారసులమే అని వ్యాఖ్యానించారు. రాజమండ్రిలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య నేతల ఆత్మీయ సమ్మేళనంలో గిడుగు రుద్రరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిడుగు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.ఏపీలో ఎన్నికల ప్రచారానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఆహ్వానిస్తామని గిడుగు రుద్రరాజు తెలిపారు. ఏపీలో ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచి పార్టీకి వైభవం తీసుకొస్తామని అన్నారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన తాటికొండ బుగ్గరాముడు





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 07:** నంద్యాల పట్టణంలోని వైస్సార్ నగర్ 38వ వార్డునందు రంజాన్ పండుగని పురస్కరించుకొని పేద ముస్లిం మహిళలకి రంజాన్ తోఫా మరియు చీరల ను 38వ టిడిపి ఇన్చార్జ్ బుడగ జంగాల నాయకుడు తాడికొండ బుగ్గ రాముడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ.. పేదలకు తన వంతు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నాడు. అంతేకాక ప్రతి సంవత్సరం పేదలకు సహాయం చేయడం తన ఆనవాయితీగా భావించాడు.

## నల్లకాలువ గ్రామంలో వైసిపికి ఎదురు దెబ్బ.!





**ఆంధ్ర ప్రగతి/ఆత్మకూరు ఏప్రిల్ 07:** శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం నల్లకాలువ గ్రామంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది, ఆపార్టీకి చెందిన నరేంద్ర, వేంకటేశ్వర రెడ్డి, రోశయ్య, వెంకటేశ్వర్లు, శ్రీరామ్ నాయక్ తదితరులతో పాటు 50 కుటుంబాలు ఆదివారం మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. భారీ జనసందోహం నడుమ రాజన్న కు జననీరాజనం పలికిన నల్లకాలువ గ్రామస్థులు రైతన్నలు బాగుండాలి అనే రాజన్నే ఎమ్మెల్యేగా గెలవాలని పిలుపునందుకున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నాన్ లోకల్ పొలిటికల్ వ్యాపారి శిల్పా చక్రపాణి రెడ్డిని ఓడించి, టిడిపి అభ్యర్థి శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించి స్థానికుల సత్తా చటుతామని ధీమా వ్యక్తం చేశారు.

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి: కోట్ల చిత్రారెడ్డి

**ఆంధ్ర ప్రగతి/బేతంచెర్ల, ఏప్రిల్ 7:** జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో డోన్ నియోజకవర్గం ప్రజలు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి కూతురు కోట్ల చిత్రారెడ్డి ఆదివారం అన్నారు. బేతంచెర్ల పట్టణం 12 వార్డు ( సంజీవనగర్) లో బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం కోట్ల చిత్రా రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఒక వరం లాంటిది అని ఆమె అన్నారు. కాబట్టి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు టిడిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకొనే బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 12 వ వార్డు కౌన్సిలర్ రామ్మూర్తి, బుగ్గన. మాధవి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# తెలుగుదేశం ప్రభుత్వంలోనే ముస్లింలకు రక్షణ



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 07:** తెలుగుదేశం ప్రభుత్వంలోనే ముస్లిం మైనారటిలకు రక్షణ ఉండేదని, జగన్ ప్రభుత్వంలో ముస్లిం మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి డా". బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో పాణ్యంకు చెందిన వి. సుభాన్, జాకిర్, రామ్మోహన్ నాయుడు (లాయర్ బాబు ), కొండజూటూరు కేశవ్, అక్బర్ భీ, మాదార్ సా ల ఆధ్వర్యంలో సుమారు 100 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ముస్లిం మహిళలతో పాటు ఏ మహిళ జోలికి వచ్చినా, వారికీ అన్యాయం చేసినా తీవ్ర పరిణామాలుంటాయని బైరెడ్డి హెచ్చరించారు. పార్లమెంట్‌కు డా". బైరెడ్డి శబరిని గెలిపించి పంపితే మన సమస్యలు పార్లమెంట్ ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ..రాబోవు ఎన్నికలు ఎంతో కీలకమని, అప్రమత్తంగా ఉంటూ టీడీపీ అభ్యర్థులను గెలిపించుకొని చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేద్దాం అన్నారు. అనంతరం పాణ్యం నుంచి వచ్చిన వారికీ టీడీపీ కండువాలు కప్పి బైరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.

# రాత్రి వేళల్లో గస్తీ విధులు నేర నియంత్రణ, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నా నంద్యాల జిల్లా పోలీసులు

**- ఎన్నికలు సమీపిస్తున్న వేళ జిల్లాలో విస్తృతంగా పోలీసు అదికారుల తనిఖీలు**
**- ఎన్నికల నిభందనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**
**- జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 07:** నేర నియంత్రణ చర్యలు, సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో అక్రమ రవాణాను అడ్డుకట్ట,నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలతో రాత్రి పూట గస్తీ విధులు నంద్యాల జిల్లా పోలీసులు పటిష్టంగా నిర్వహిస్తున్నారు.గస్తీ విధులులో భాగంగా రాత్రి వేళల్లో జిల్లాలో ముఖ్య కూడళ్లలో వాహన తనిఖీలు నిర్వహించి వాహనాలుని క్షుణ్ణంగా పరిశీలించి,కొత్త వ్యక్తుల యొక్క వివరాలు ఆరా తీశారు.ఈ క్రమంలో బీట్ తనిఖీ అధికారులు,సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు.రాత్రి గస్తిని తనిఖీ అధికారులు సరిహద్దు తనిఖీ కేంద్రాలను( చెక్ పోస్ట్ )తనిఖీ చేస్తు,సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు.తెల్లవారుజామున ( 3 నుండి 5 గంటల మధ్య) జిల్లా సరిహద్దుల నుండి జిల్లాలోకి ప్రవేశించే హెవీ వెహికల్ డ్రైవర్లకు తరచూ 'స్టాప్ అండ్ వాష్ ' కార్యక్రమాన్ని



పోలీసులు నిర్వహిస్తున్నారు. ( వాహనాలు ఆపి డ్రైవర్లు నీటితో ముఖం కడుక్కునేలా చేస్తారు).తగిన విశ్రాంతి లేకుండా డ్రైవర్లు వాహనాలు నడుపుతుండడంతో నిద్రమత్తులో అధిక ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జిల్లాలోని రద్దీ , ప్రధాన మైన , ముఖ్యమైన, సమస్యాత్మక మైన ప్రాంతాలలో పోలీసు అధికారులు నేర నివారణే లక్ష్యంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘా ను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయాలు,ఎటిఎం, ప్రభుత్వం వైన్ షాప్స్,ఇతర వ్యాపార సముదాయాలు వద్ద అప్రమత్తంగా తిరుగుతూ, అనుమానిత వ్యక్తుల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.రాత్రి వేళల్లో లాడ్జిలు, రైల్వే,బస్ స్టేషన్ లో బస చేసిన కొత్త వ్యక్తులు వివరాలు ఆరా తీసీ ఎటువంటి నేరాలు జరగకుండా పటిష్టమైన నేర నియంత్రణ,అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా పోలీసులు పటిష్టమైన చర్యలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నైట్ బీట్ లలో తిరిగే పోలీసు అదికారులకు మరియు సిబ్బందికి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు.రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై దృషి ఉంచాలని,బీట్ లలో సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై నిఘా ఉంచాలని, నైట్ బీట్ సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లాఠీని కల్గిఉండాలని తెలియజేశారు. అనుమానితుల వేలిముద్రలు తీసుకోవాలని, ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపోదించేందుకు కృషి చెయ్యాలని,రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా, కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవని, ఎన్నికలు సమీపిస్తున్నవేళ గస్తీ సమయంలో అనుమానస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలని, ఎన్నికల నిభందనలు అందరూ తప్పనిసరిగా పాటించాలని,పోలీసు అదికారులు స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితుల వివరాలు వారి అడ్రస్ ఫోన్ నంబర్స్ తో సహ బీట్ బుక్ లలో పొందుపరచాలని తెలయజేశారు.

# ఎన్నికల్లో అభ్యర్థుల విజయంలో బిజెపి ముఖ్యపాత్ర పోషించాలి

**- పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం చేయండి - ఎన్నికల్లో ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు భారీ మెజార్టీ తో విజయం సాధించాలి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 07:** రాష్ట్రంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థుల విజయంలో బిజెపి ముఖ్యపాత్ర పోషించాలని నంద్యాల జిల్లా బిజెపి పార్టీ పార్లమెంట్ కో ఆర్డినేటర్ అభిరుచి మదు పేర్కొన్నారు.పార్లమెంట్ పరిధిలోని డోన్ లో బిజెపి ఏర్పాటుచేసిన సమన్వయసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో పొత్తు ధర్మంలో వున్న అభ్యర్థుల విజయంలో బిజెపి ముఖ్యపాత్ర పోషించాలని కోరారు.డోన్ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి కార్యకర్తలు,ముఖ్య నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలన్నారు.ఎన్నికల్లో నిలబడిన ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులు భారీ



మెజారిటీ తో విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కృషిచేయాలని పేర్కొన్నారు.దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టినప్పటి నుంచి చేసిన అభివృద్ధి ప్రతి ఒక్కరికీ తెలిసేలా ప్రచారం చేయాలని కోరారు.ప్రపంచదేశాలు అన్ని భారతదేశం వైపు చూసేలా చేసిన ప్రధానిని మూడో సారి గెలిపించుకునే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించాలని కోరారు.దేశంతో



పాటు పొత్తు ధర్మం లో పోటీలో నిలబడిన అభ్యర్థులను గెలిపించుకుంటే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలియజేయాలని అన్నారు. బిజెపి కార్యకర్తలు అందరూ సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు,ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్బిఐ కాలనీ నందు ప్రచారం నిర్వహించిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**ఆంధ్ర ప్రదేశ్/నంద్యాల ఏప్రిల్ 07:** నంద్యాల 16వ వార్డు ఎస్బిఐ కాలనీ నందు ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.ఈ సందర్భంగా 16వ వార్డు టిడిపి నాయకులు వీరేంద్ర సింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం



నిర్వహించగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని, రైతులకు ఏటా 20వేల రూపాయలు ఇస్తామని, నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు ఇస్తామన్నారు.అలాగే 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల లోపు మహిళలకి నెలకు 1500 రూపాయల ఇస్తామన్నారు. చదువుకునే పిల్లలకు ఏటా 15000 ఇస్తామన్నారు. అలాగే మహిళలకి వారి వారి జిల్లాలలో ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తామన్నారు. ఇలా తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో పథకాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది అన్నారు. విశ్వనాథరెడ్డి , కృష్ణారెడ్డి , ప్రభాకర్ రెడ్డి , సత్యం, ముజాహిద్ , కాసిం , భవనాసి సుబ్రహ్మణ్యం, సుధాకర్, బద్రి శెట్టి రవికుమార్ , విజయ గౌరీ యాదవ్, నూకల లక్ష్మి , భరత్, పువ్వాడ శీనులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా ఉగాది కవి సమ్మేళనం

**- అలరించిన ఉగాది కవితా వసంతోత్సవం**
**- రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కవులకు ఉగాది పురస్కారాలతో సత్కారం**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 07:** క్రోధినామ సంవత్సరంలో తెలుగువారి జీవితాల్లో కొత్త వసంతపు చిగుర్లలాంటి ఆశలతో, ఆశయాలతో నూతన శోభ సంతరించుకోవాలని రోటరీక్లబ్ అధ్యక్షులు దండె దస్తగిరి ఆకాంక్షించారు. నంద్యాల పట్టణంలోని రోటరీభవన్ లో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది కవితా వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు దండె దస్తగిరి నేతృత్వంలో నిర్వహించిన ఈ కవిసమ్మేళనంలో ముఖ్యఅతిథులుగా రోటరీక్లబ్ మాజీ అధ్యక్షులు కల్లూరి రామలింగారెడ్డి, కందుకూరు శ్రీరామమూర్తి, చిన్నపురెడ్డిలు



హాజరయ్యారు. కార్యక్రమంలో సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డా?గెలివి సహదేవుడు, సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, చిన్నయసూరి సాహితీ సమితి అధ్యక్షులు డా?రమణమూర్తి, మాతృభాషా పరిరక్షణ సమితి కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి, అవధాని డా. గంగుల నాగరాజు ఉగాది ప్రాశస్త్యాన్ని వివరించారు. కవిసమ్మేళనంలో కవులు ముర్తుజా, డా. కిశోర్ కుమార్, డా. కళామురళి, నీలకంఠమాచారిలతో పాటు తెలుగు భాషా పండితులు డా.నీలం వెంకటేశ్వర్లు, జి.నరేంద్ర, మాబుబాష, బాలరాజు, శేషఫణి,మధుసూదన్ , మహమ్మద్ రఫి, కొప్పుల ప్రసాద్ , భాషోపాధ్యాయ సంస్థ కార్యదర్శి కన్నయ్య, ప్రిన్సిపాల్ మరియదాస్ తదితరులు పాల్గొని తెలుగు సంస్కృతి, ఉగాది పచ్చడి, వసంతాగమనం, వర్తమాన సమస్యలపై కవితలు వినిపించారు. క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డా.విజయభాస్కరరెడ్డి, రొటేరియన్‌లు నాగరాజరావు, కైలాసనాథరెడ్డి, విజయశేఖరరెడ్డి, జయకృష్ణ, సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు. పిడిజి రామలింగారెడ్డి, క్లబ్ ప్రతినిధులు, సభ్యులు కవులకు ఉగాది పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించారు.

---

# నంద్యాలలో ఘనంగా బెస్తల ఆత్మీయ సమ్మేళనం

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 07:** రాయలసీమ బెస్తలు అన్యాయానికి గురవుతున్నారని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ రాజకీయ పార్టీ కూడా బెస్తలను గుర్తించడం లేదని బెస్త సామాజిక వర్గంలోని కీలక నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నంద్యాలలోని తెలుగుపేట జంబులా పరమేశ్వరి దేవస్థాన కళ్యాణ మండపంలో బెస్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. రాయలసీమ వ్యాప్తంగా ఉన్న బెస్త సోదరులు తరలివచ్చారు. అందరం కలసి కట్టుగా ఉందాం.. మన సత్తా చాటుదాం అని బెస్తలు ఐక్యతారాగం వినిపించారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి రాష్ట్ర ఫిషర్ మెన్ జేఏసీ కో - కన్వీనర్ సుంకు రవీంద్ర అధ్యక్షత వహించారు. రాయలసీమ వ్యాప్తంగా 13 లక్షల జనాభా ఉన్నారని, జనాభా లెక్కలతో సహా ఆత్మీయ సమ్మేళనంలో బెస్త సామాజిక వర్గంలోని కీలక నేతలు ప్రవేశ పెట్టారు. రాజ్యాధికారంలో బెస్తలకు వాటా అనే అంశంపై ఆత్మీయ సమ్మేళనంలో తీవ్రంగా చర్చ జరిగింది. స్వాతంత్ర్యం వచ్చి




నప్పటి నుంచి ఏ రాజకీయ పార్టీ కూడా బెస్తలను గుర్తించక పోవడంపై ఆత్మీయ సమ్మేళనంలో బెస్త సామాజిక వర్గంలోని కీలక నేతలు మండిపడ్డారు. 13 లక్షలకు పైగా జనాభా ఉన్నా కూడా శ్రీశైలం దేవస్థానంలో, తిరుమల దేవస్థానంలో కానీ బోర్డు మెంబర్, మేయర్, డిప్యూటీ మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు అయినా బెస్తలకు రాజకీయపరంగా ఎలాంటి పదవులు కేటాయించలేదని ఆత్మీయ సమ్మేళనంలో అన్ని రాజకీయ పార్టీలపై దుమ్మెత్తిపోశారు. అన్ని రాజకీయ పార్టీలకు మన సత్తా ఏంటో తెలిసేవిధంగా నంద్యాల పార్లమెంట్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బెస్త గగ్గెర వెంకట రమణయ్యను గెలిపించుకుందామని బెస్తల ఆత్మీయ సమ్మేళనంలో నిర్ణయం తీసుకున్నారు. స్వతంత్రంగా ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న వెంకట రమణయ్యకు మాత్రం నం ద్యాల పార్లమెంట్లోని 7 నియోజకవర్గాల్లో ఉన్న బెస్తలు ఓటు వేసి గెలిపించుకుందామని ఆత్మీయ సమ్మేళనంలో ముక్తకంఠంతో తీర్మానించారు. ఓటు ద్వారా అన్ని రాజకీయ పార్టీలకు మన సత్తా ఏంటో చూపిద్దామని బెస్తలు ప్రతిన బూనారు. అనంతరం అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండేలా రూపొందించిన మేనిఫెస్టోను నంద్యాల పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి బెస్త గగ్గెర వెంకట రమణయ్య చేతుల మీదుగా బెస్త సామాజిక వర్గంలోని కీలక నేతలు విడుదల చేశారు.

---

# అభివృద్ధికే మద్దతు..బుగ్గనదే గెలుపు



**- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి మొదలైన చేరికలు**
**- మంత్రి బుగ్గన సమక్షంలో పార్టీలో చేరిన గుడిపాడు గ్రామస్థులు**

**ఆంధ్ర ప్రగతి/డోన్, ఏప్రిల్ 7:** ప్యాపిలి, నంద్యాల జిల్లా, ఏప్రిల్, 07బీ 'అసంతృప్తవాదులు విపక్ష పార్టీలోకి వెళ్లారు..సంతృప్తవాదులు ఇకపై మా పార్టీలోకి భారీగా వస్తారంటూ' అన్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాటలు నిజమయ్యాయి. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ డోన్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు మొదలయ్యాయి. డోన్ పట్టణంలోని మంత్రి కార్యాలయంలో ఆదివారం ప్యాపిలి మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన 100 కుటుంబాలు ఆ పార్టీలో చేరాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. అంతా ఏకమై గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకునేలా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి పనిచేయాలని మంత్రి బుగ్గన వెల్లడించారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమం నచ్చి ఈ ఎన్నికల్లో బుగ్గనను గెలిపించే దిశగా తాము పార్టీలో చేరుతున్నట్లు గుడిపాడు గ్రామానికి చెందిన బీసీ కుటుంబాలు పేర్కొన్నాయి. మంత్రి బుగ్గన నాయకత్వానికి జై కొడుతూ కచ్చితంగా హ్యాట్రిక్ బుగ్గనదేనంటూ వారు నినాదాలు చేశారు. అంతకుముందు డోన్ నియోజకవర్గంలోని దూదేకుల సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రజలు భారీగా తరలివచ్చి మంత్రి బుగ్గనను కలిశారు. ఐదేళ్లలో అభివృద్ధి చేసి చూపిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కి తమ సంఘీభావం తెలిపారు. మంత్రి బుగ్గన గెలుపుకోసం నియోజకవర్గంలోని 14000 మంది దూదేకులు పనిచేస్తాయని ప్రెసిడెంట్ రెహమాన్, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్లా పేర్కొన్నారు. డోన్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి సహకారం, విశ్వాసం వల్లే అభివృద్ధి సాధ్యమైందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు. కుల, మతాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచనలేకుండా పని చేసిందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది రోజున శ్రీవారి ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు

**ఆంధ్ర ప్రగతి/తిరుమల, ఏప్రిల్ 07:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 9న క్రోధినామ సంవత్సర ఉగాది ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నామని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించే ఆర్జిత సేవలు అష్టదళ పాదపద్మారాధన, కల్యాణోత్సవం. ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవాలను రద్దు చేసినట్లు వెల్లడించారు. ఉగాది పర్వదినం రోజున తెల్లవారుజామున 3 గంటలకు సుప్రభాతం, అనంతరం శుద్ధి నిర్వహణ, ఉదయం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామివారికి, విష్వక్సేనుల వారికి విశేష సమర్పణను అర్చకులు చేస్తారని వివరించారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు విమాన ప్రాకారం, శ్రీవారి మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాల ధరింపు, అనంతరం పంచాగ శ్రవణం కార్యక్రమం జరుగుతుందని అన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న 59,321 మంది భక్తులు

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 17 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని వివరించారు. నిన్న స్వామివారిని 59,321 మంది భక్తులు దర్శించుకోగా 30,073 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.68 కోట్లు వచ్చిందన్నారు.



# హమాలి యూనియన్ సభ్యులను కలిసిన నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 07:** నంద్యాల గాంధీ చౌక్ నందు గలది నంద్యాల లారీ హమాలి యూనియన్ సభ్యులను మాజీ మంత్రి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ కలిసి ఈసారి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ.. హమాలి యూనియన్ సభ్యులను కలుసుకోవడం సంతోషంగా ఉందని ఎంతో కష్టపడి రోజువారి కూలీలు చేసుకుంటూ హమాలీలు ఉంటారన్నారు. ఈ వైఎస్ఆర్సిపి ట్రాన్స్పోర్ట్ రంగాన్ని నిర్వీర్యం చేసి హమాలీలకు పని కల్పించకుండా చేస్తుందన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే ట్రాన్స్పోర్ట్ రంగాన్ని అభివృద్ధి చేస్తామని హమాలీలకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్‌ని నంద్యాల ఎంపీగా బైరెడ్డి శబరి గారిని గెలిపించుకొని నంద్యాల అభివృద్ధిలో మీ వంతు పాత్ర ఉండాలన్నారు.

# వెంగళ రెడ్డి పేటలో అధికార వైసిపి మరో షాక్





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 07:** బండి ఆత్మకూరు మండలం వెంగళ రెడ్డి పేట గ్రామంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. ఆదివారం గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఆధ్వర్యంలో పల్లె వెంకట రామిరెడ్డి, పల్లె రామసుబ్బారెడ్డి, మునగాల మౌలాలి రెడ్డి, మల్లికార్జున రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి, బాబు తదితరులతో పాటు 30 కుటుంబాలు వేల్పనూరు నందు మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజన్న కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పంటలకు సాగునీరు అందించలేని వైసిపి అసమర్థ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి రైతుల పక్షాన అహర్నిశలు కృషి చేసే బుడ్డా రాజన్న ను అఖండ మేజారితో గెలిపించుకుంటామని వారు తెలిపారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి

**ఆంధ్ర ప్రగతి/తిరుమల, ఏప్రిల్ 07:** ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి ఆదివారం తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలను ఈవో ఎవి.ధర్మా రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, తదితరులు పాల్గొన్నారు. రాత్రి తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు.

